# మిలీనియంలో మూఢనమ్మకం

(1979 ఐ.ఎమ్.ఎ. సోవనీర్)

---

మన పూజ్యపూర్వీకులు కాకతాళీయంగా జరిగిన కొన్ని సంఘటనల ఆధారంగా
వైద్యాన్ని మూఢనమ్మకాల పరం చేయడం క్షమార్హం.
కానీ
మానవ మేధస్సు రోబోలను సృష్టించడం జరిగాక కూడా
మనం ఆలోచించకుండా వాటిని అనుసరించడమే శోచనీయం.

---

ఇంకా మంచు తెరలు విడిపోనేలేదు. ప్రభాతకాలపు కాంతి ఇంకా దిగంతాలనాక్రమించనేలేదు. అప్పుడే ఫోన్‌కాల్.

"హలో!"

"హలో అక్కా,! కిషోరికి చెవులో చీము ఇంకా వస్తూనే వుంది. నొప్పికి అల్లాడుతోంది మందు పేరేదయినా చెప్పు వ్రాసుకుని తెప్పించినాడుతాను.

"మీ పుట్టనడుగు"

"చిన్న నవ్వు"

" ఏం? ఇంకా మీ నాగేంద్రుడికి దయకలగలేదా?"

"పోనిద్దూ! ఏదైనా మందుచెబ్దూ"

"అదేంటదీ - ఫీజు మీనాగేంద్రుడు తీసుకోవడమూనూ, మందు నేను వ్రాసివ్వడమూనా? - మీనాగేంద్రుడు ఎమర్జన్సీకేసులు తీసుకోడా ఏం?"

అటునుండి జవాబు లేదు. బహుశా మాచెల్లికి కోపంవచ్చి వుంటుంది. నెలరోజులుగా నేను చెప్తూనే వున్నాను 'పాపకు చెవులో చీముకు మందు వ్రాసిస్తాను. అజాగ్రత్త చెయకుండా వాడు' అని మాచెల్లిప్రతిసారీ నాకిస్తున్న జవాబిది -

"లేదులేక్కా పుట్టకు మొక్కుకున్నాను. ఉపవాసం వుండి బంగారు చెవులు పుట్టలో వేసెస్తాను తగ్గిపోతుంది." ఆరోజు నేను ఓడిపోయాను ఈరోజు ఇదీ ఫోను

ఇంతకీ మా చెల్లి బి.ఎ.

---

"అలా వున్నాలేమ్మా కావేరీ"

"నాకు తెల్లకామెర్లట డాక్టర్‌గారూ!

"అంటే?" నా అజ్ఞానాన్ని తలుచుకుని కాబోలు తెల్లబోయిచూచిందా పిల్ల. "తెల్లకామెర్లంటే తెలియని డాక్టరా ఈమె!"

తెల్లకామెర్లంటే ...... పచ్చకామెర్లూ .......... ఊదుకామెర్లు అంటారే అలాగే"

"ఓహ్ సరే ఇంతకీ ఎవరి దగ్గర చూపించుకుంటున్నావు?"

"ఘూలప్పేటలో ఒక డాక్టరు......"

"ఓ! తెల్ల కామెర్ల స్పెషలిస్టు కాబోలు ఇంతకీ ఏమేమి పథ్యం పెట్టారేమిటీ మీ డాక్టరు...." ఈ మారు ఆ అమ్మాయి ముఖం వికసించింది.

"చాలా చాలా చెప్పారండీ... క్యారెట్ తినద్దన్నాడు....."

"క్యారట్ తినద్దన్నారా? ఇంకా...." తెల్లకామెర్ల కంటె ఇంకా తెల్లబోయిన నాభావాలుకేసి వింతగా చూసింది కావేరి.

"టొమోటాలు తినొద్దన్నారు. మాంస్రాహారం తీసుకోద్దన్నారు"

"ఇంకా"

ఆ అమ్మాయి ఏకరువు పెడ్తోంది. అవి వింటున్న నాకు మతిపోతోంది. ఆ అమ్మాయిచెప్పే తీరులో ఏమాత్రం అపనమ్మకం వెతికినా కన్పించడంలేదు. ఆ డాక్టరు చెప్పిన పత్యం మీదగానీ, ఆయన డయాగ్నోసిస్ మీద గాని అపరిమితమైన నమ్మకముంది. ఆ అమ్మాయికి 'ఇంతకీ ఆడాక్టరెవరు? ఆ అమ్మాయి జబ్బేమిటి?'

ఆ జబ్బేమిటో నేను చెప్పేస్తే ఆ డాక్టర్‌కు సైన్సులో ఎంత నాలెడ్జి వుండేదీ నేను చెప్పకుండానే తెలిసిపోతుందనీ మాట - అది ఎనీమియా. అంటే ఒంట్లో రక్తం లేకపోవడం ఆ జబ్బుకు ట్రీట్‌మెంటు మందుల తోపాటు క్యారెట్, టొమోటోలు, మాంసాలు, గుడ్లు వగైరా వగైరా తినడం ...... పోనీ.... తెల్లకామెర్లు అంటే ఎనీమియాకు జరుగుతున్న ట్రీట్‌మెంటు చూడండి అదితలచుకుంటే నవ్వూ, ఏడుపూ ఒకేసారి వస్తాయి.

ఒకరోజు ఒక తల్లి తన బిడ్డను 106° జ్వరంతో మా హాస్పిటల్‌కు తీసుకొచ్చింది.

ఆ బిడ్డ తల్లి తన విశాలమైన కళ్ళనిండా నీరు నింపుకుని, ఆబిడ్డభారం నా మీద వదిలేసినట్టు ఒకమూల ఒదిగి నిల్చుంది.

ఆబిడ్డ పరిస్థితి సీరియస్‌గా వుందనే విషయం నాకేకాదు ఆ బిడ్డను ఆక్షణంలో చూచిన ప్రతి ఒక్కరికీ అర్థమవుతుంది.

"సిస్టర్ త్వరగా పేరాసిటమాల్ ఇంజక్షన్ ఇచ్చెయ్. పేషంటు ఒళ్ళంతా ఐస్‌లో నింపేయ్." "దాదాపు అరిచాను" ట్రీట్‌మెంట్‌స్టార్ట్‌చేయకముందే ఆ బిడ్డకు ఫిట్స్‌వచ్చాయి.

నేలమీద చతికిలబడి రెండు చేతుల్తో తలపట్టుకుని కూర్చున్న ముసల్ది చటుక్కున లేచింది.

"వద్దు తల్లీ సూదిమందీయొద్దు - అపాపిష్టిది డాక్టరికి చూపించకపోతే బాయిలో డకతానని ఆగడంచెస్తే నీకారకు తీసుకొచ్చాంగానీ, లేకపోతే అమ్మోరిని అంటు చేస్తానా? - పెద్దా చిన్నా మేమెందుకు? నామాటినకండా తీసుకొచ్చిందీ ఆ అమెకి కోపమొచ్చి బిడ్డ మీద చిందులేస్తాందీ - ఇంకా సూది మందు కూడానా?"

$106^0$ జ్వరంతో ఆబిడ్డకు ఫిట్స్ వస్తే - అది అమ్మవారి కోపమా? అపలెందుకురావాలి అమ్మవారికి కోపం?

'అమ్మవారే నిజమయితే పెద్ద అమ్మవారు ఎక్కడదాక్కున్నారు? ఒక్కరికీ మునిసిపాలిటి నుండి 1000రూ.ల బహుమతి అందలేదేం! అసలు గోడమీద1000రూ. బహుమతి అని వ్రాస్తున్న వాడి చేతులమీద ఆ అమ్మవారు నాట్యం చెయలేదేం?

అత్తా!"హృదయవిదారకమైన రోదనకు తలత్రిప్పిచూసాను. బిడ్డను రెండు చేతులలో పొదివి పట్టుకుని ఆఅత్త పరుగుతీస్తోంది ఆమెవెనకే వారిస్తూ పరుగెడ్తోంది కోడలు!

నిట్టూర్చాను ఆ ఆపెద్దావిడ నమ్మకం ఖరీదు ఓ ప్రాణం

---

అరె! పార్వతమ్మ! "మరలా గర్భమా?"

ఆమె దోషిలా తలవంచుకుంది

"నేను ఫేమిలీ ప్లానింగ్ మాత్రలు వ్రాసిస్తినే వాడ లేదా?

లేదన్నట్టు తల అడ్డంగా త్రిప్పింది

"ఎందుకు తినలా? ఆపరేషన్ అంటేసరే" భయమంటివి. మరిఫేమిలీప్లేనింగ్

"మాత్రలకేమి?"

ఆమె సిగ్గుపడింది

"ఆకుతిన్నా ఇకపుట్టంనుకున్నా....."

"ఆకు తిన్నావా?"

ఆమె కళ్ళెత్తి - మరలా దించుకుంది

'ఎంత అజ్ఞానం! ప్రతినెలా అండాశయంలో ఉత్పత్తి, అవ్వేంగుడ్డును. ఎక్కసారి తిన్న ఆకు నిరోధించ గలుగుతుందా?- ఒక్కోసారి రోజూతినే మాత్రలనే తప్పించుకుని గుడ్డు విడుదలైపోతుంటే.......'

'పోనీ మీ ఆకు డాక్టరుగారిని అడక్కపోయావా? ఇలా అయ్యిందేమని?"

అమె ఎక్కువ మాట్లాడలేదు నాప్రశ్నకు జవాబు ఒకేఒక్కమాటలో పొందుపరిచేసింది. "అంతా నాఖర్మ" ఖర్మసిద్ధాంతం ఎందరిని ఉద్ధరిస్తోందో చూడండి. ఇక్కడ ఇంకోతమాషా కూడా చెప్పనా?- రోజుకు నలుగురైదుగురన్నా క్రొత్త అమాయికులు ఆయనకు తగ్గలకపోతారా? అంటే ఆయన జీతం డాక్టర్ జీతం కంటె ఎక్కువ.

మరోటి మంచిరోజు

"డాక్టర్‌గారూ! మా అమ్మను ఒక్కసారి ఇంటికి తీసుకెళ్ళి రేపు మరలా తీసుకొచ్చేస్తామండీ"

అలాటి మాటలు వింటూ ఏ డాక్టరైనా చిరునవ్వు నవ్వగలడు?

ఇంకా ఆ పేషంటుకు సెలైన్ రన్ అవుతానే వుంది కావచ్చిన వేడి శరీరాన్నింకా ఆ శ్రమించనేలేదు. మెదడు ఇంకా అవసరమైనంత ఆహారం అందక ఆక్రోశిస్తూవుంది. నాడి అందీ అందక డాక్టర్లూ నర్సులూ హడావిడిపడ్తూనే వున్నారు. 'అమితమైన రక్తస్రావంవల్ల పొందిన షాక్‌నుండి ఆ పేషంటు ఎప్పుడు కోలుకుంటుందా?' అని ఎదురుచూస్తున్న నన్ను ఆపద్దెనిమిదేళ్ళ పట్టాడు కోరిన కోరిక అపిల్లది.

"ఏం? మీ అమ్మ బ్రతకాలని లేదానాకు?'

"కాదండీ! మా అమ్మను తీసుకొచ్చిన వేళ బాగలేదని మా నాన్నగారు అడగమన్నారు"

'మీ నాన్నగారు ఏం చేస్తుంటారు?'

ఆయన బయాలజీ లెక్చరర్"

ఇంకేం మాట్లాడేది నేను?

ఇప్పుడు కాస్త సైన్స్‌లో నుండి భగవంతునిలో కెళ్దాం

" ఒసే ఇదిన్నావా? మా అమ్మగారు- వాళ్ళబ్బాయికి జబ్బు చేసినప్పుడు ఎంకటేసరుడికి నిలువుదోపిడీ మొక్కుకున్నాదంట పిసినారిది. ఆమొక్కు ఇంత దాకా తీర్చనేలేదు. భగవంతుడు ఊరుకుంటాడా?-నిన్న కాస్తా ఆపిల్లాడు అన్యాయంగా లారీ క్రిందపడి చచ్చిపోయాడు"

నేను గతుక్కుమన్నాను.

నిజంగా భగవంతుడు తనకు లంచంలాటి తన బాకీ తీర్చలేదనే కోపంతో బిడ్డను తల్లికి దూరం చేసుంటే, ఆభగవంతుని ముందు చేతులు జోడించడమనే పనికంటె సిగ్గుమాలిన పని మరొకటి వుంటుందా?

ఇక్కడ నేను భగవంతుడు వున్నాడని గానీ లేడనిగానీ చర్చించబోవటంలేదు. కాకపోతే లంచం ఇవ్వలేదని శపించే భగవంతుడు తనను భక్తితో కొలిచనంత మాత్రాన - భక్తుడు- వాడెలాటి వాడైనా వాడికోరికలు తీర్చేభగవంతుడు ఎంత పాపాత్ముడైనా- ఎన్ని కొంపలు కూల్చి చచ్చినా అతని బిడ్డలు అతనికి భారీ ఎత్తున ఖర్మచేస్తే అతన్ని సరాసరి స్వర్గానికి లాక్కునే భగవంతుడు..... ఇది మాత్రం బగవంతుని స్వరూపం కాదు.

ఒక్కసారి మనమెందుకు తెలివిగా ఆలోచించం? మనకంటే ఎంతో ఉన్నతుడైన భగవంతుడేవుంటే మనల్నుండి కోరేవి లంచాలా? తండ్రి బిడ్డలనుండి లంచాలు తీసుకుని ఆశీర్వదిస్తాడా?

ఇదంతా చూస్తుంటే నాకన్పిస్తుంది. భగవంతుడు మనల్ని సృష్టించలేదనీ భగవంతుణ్ణే మనకు కావల్సిన తీరులో మనం సృష్టించుకున్నామనీ ఆయన మీద అవాకులు చవాకులు వ్రాసిగ్రంథకర్తలయిపోయి ఎంత అన్యాయంగా మనల్ని నమ్మిస్తున్నారు ఈ పండితులు!

ఎవరేది చెప్పినా, మన మనస్సుతో మనకున్న కొద్దిపాటి మేధస్సుతో ఎందుకు ఆలోచించం?

'ఆలోచిస్తే... మిలీనియంలో కూడా ఈ మౌఢ్యంతాలూకు నమ్మకాలెందుకుంటాయి?'